76)భూపాళం

ప|| చూపజెప్పగలభక్తసుజనుడవు మాకు | దాపైనహరి యిట్టి తప్పె దారెననక ||

చ|| కోరి పాండవులయింట గూర లారగించినట్టు | సారపుశబరివిందు చవిగొన్నట్టు |
వూరకే మాయింట నీవు వొదవినపాటి నీ- | వారగించవయ్య చవు లౌగాములెంచక ||

చ|| తొల్లియు రేపల్లె గొల్లదోమటి దొడికినట్టు | తల్లిఅనసూయపాల దనిసినట్టు |
చిల్లరైనమాయింట జేసినపా టారగించు | చల్లతోడిబోనమైన చాలుజాలదనక ||

చ|| అంకెల శ్రీవేంకటాద్రి నారగించినయట్టు | కొంకులేక సిరితోడ గోనేటిరాయ |
లెంకనయిననాయింటిలేశమైన నారగించు | అంకించి నీనాలోనిఅంతరము లెంచకా ||